

ప్రజలకు కారులో నుంచి సీఎం వైఎస్ జగన్ అభివాదం



చోడవరం సభలో అశేష జనవాహినిని ఉద్దేశించి ప్రసంగిస్తున్న సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

చోడవరం... జన తరంగం

నిప్పులు చెరిగిన మండుటెండలో వెల్లువెత్తిన ప్రజాభిమానం ఆత్మీయ జల్లులా మారింది..ప్రియతమ నేత రాకతో చోడవరం జన తరంగమైంది. సిద్ధం సభలు బస్సు యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసుకున్న వైఎస్సార్‌సీపీ అధినేత, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మలివిడత ఎన్నికల ప్రచారంలో భాగంగా చోడవరంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ జన సందోహదంతో దద్దరిల్లింది. తమ అభిమాన ముఖ్యమంత్రిని చూసేందుకు పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు, ప్రజలు సభకు పోటెత్తారు. సీఎం ప్రసంగానికి విశేష రీతిలో ప్రజల నుంచి స్పందన వచ్చింది. వన్స్ మోర్ సీఎం...జై జగన్ అంటూ నినాదాలతో హోరెత్తించారు.

- సీఎం వై.ఎస్.జగన్ సభకు పోటెత్తిన జన ప్రవాహం
- మండుటెండలోనూ వెల్లువెత్తిన అభిమానం
- తరలివచ్చిన మహిళాలోకం.. మార్మోగిన జగన్నినాదం
- రోడ్లన్నీ కిక్కిరిసిపోవడంతో మేడలు, మిద్దెలెక్కిన అభిమానులు
- అర్ధగంట పాటు సాగిన సీఎం జగన్ ప్రసంగం
- చంద్రబాబు చేస్తున్న కుట్రలు, బూటకపు వాగ్దానాలపై ధ్వజం
- వన్స్‌మోర్ సీఎం.. అంటూ స్పందించిన జనం

సాక్షి, అనకాపల్లి : చోడవరంలో సోమవారం సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభ సందర్భంగా ఇటు వడ్డాది వైపు...అటు అనకాపల్లి వైపు రహదారులు జన ప్రవాహంతో కిక్కిరిశాయి. ఉదయం 9 గంటలకే తన అభిమాన నాయకుడు, సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డిని చూసేందుకు మూడు నియోజకవర్గాల నుంచి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. తమ ప్రియతమ నేత రాక కోసం వేయి కళ్లతో ఎదురు చూశారు. సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాగానే జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. రోడ్లన్నీ కిక్కిరిసిపోవడంతో సీఎం జగన్‌ను చూసేందుకు జనం మిద్దెలు, మేడలెక్కారు. స్థానిక వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసి వేసి.. సభా ప్రాంగణానికి తరలివచ్చారు.

రోడ్ షోకు బారులు తీరిన జనం

గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి విమానంలో బయలుదేరి సోమవారం ఉదయం 10.15 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్లో బయలుదేరి 10.47 గంటలకు చోడవరం హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. అక్కడి నుంచి బయలుదేరి 11.10 గంటలకు సభాస్థలి వద్దకు చేరుకున్నారు. 11.15 కు ప్రారంభించిన సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగం 30 నిమిషాల పాటు సాగింది. అనంతరం అక్కడ నుంచి బయలుదేరి హెలిప్యాడ్ వద్దకు చేరుకున్నారు. 12.14 గంటలకు హెలికాప్టర్‌లో అంబేద్కర్ జిల్లాకు బయలుదేరారు. సభాస్థలి వరకూ రోడ్డుమార్గాన బయలుదేరిన సీఎంకు అడుగడుగునా నీరా'జనం' పలికారు. చోడవరం రోడ్డులో మహిళలు బారులు తీరి ఆత్మీయ సోదరుడికి హారతులు పట్టారు. అభిమాన నేతను చూసేందుకు మార్గమధ్యంలో ఏర్పాటు చేసిన బారికేడ్లను సైతం తోసుకుంటూ వచ్చారు. వారిని నిలువరించేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది.



వన్స్ మోర్ సీఎం అంటూ మహిళల నినాదాలు

వన్స్ మోర్.. సీఎం జగన్

జగనన్న ప్రసంగానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది. సీఎం జగనన్న ప్రసంగిస్తున్న సమయంలో సీఎం.. సీఎం.. అంటూ నినాదాలతో సభా ప్రాంగణం మార్మోగిపోయింది. అన్నా..నిన్ను సీఎంగా చేసుకునేందుకు మేమంతా సిద్ధం అంటూ ప్లకార్డులు చూపిస్తూ నినాదాలు చేశారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టో పేపర్‌ను చూపిస్తూ.. ఆయన చేసిన మోసాలను వివరిస్తుంటే..చంద్రబాబు వద్దు..జగనన్నే ముద్దు అంటూ నినాదాలు చేశారు. సీఎం జగన్ ఒక్కో మాట తూటాలా పేలింది. ఒకవైపు చంద్రబాబు చేస్తున్న కుట్రలు, బూటకపు వాగ్దానాలను చీల్చి చెండాడుతూనే.. మరోవైపు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు గుర్తు చేశారు. 2014 ఎన్నికల్లో బీజేపీ,టీడీపీ, జనసేన పార్టీలు ఉమ్మడిగా ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో హామీలను అమలు చేయకుండా చంద్రబాబు చేసిన మోసాన్ని వివరించడంతో పాటు ఈ ఎన్నికల్లో సూపర్ సిక్స్ అంటూ ఆమోదయోగ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఎండగట్టారు. చంద్రబాబు కుయుక్తులు చిత్తు చేసేందుకు, ఎల్లో మీడియా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు 'మేము సైతం సిద్ధం' అంటూ జనం నినదించారు.

మీలో ఒక్కడు...మీ లోకల్...

అనంతరం వైఎస్సార్‌సీపీ తరపున పార్లమెంట్ అభ్యర్థిగా 'మీలో ఒక్కడైన మీ లోకల్‌ని..మన అభ్యర్థిగా ముత్యాలనాయుడిని ఎంపీగా నిలబెడుతున్నాను. మీ చల్లని ఆశీస్సులు.. దీవెనలతో ఆశీర్వదించండి' అని కోరారు. చోడవరం నియోజకవర్గం నుంచి పోటీచేస్తున్న ధర్మశ్రీ అన్నకు మీ ఆశీస్సులుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర జిల్లాల రీజనల్ కోఆర్డినేటర్ వై.వి. సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, శాసనమండలి విప్ వరుదు కల్యాణి, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్, పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, చోడవరం నియోజకవర్గం పరిశీలకుడు శరగడం చినఅప్పలనాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా నరింగరావు, జెడ్పీటీసీ మారిశెట్టి శ్రీకాంత్, ఎంపీపీ గాడి కాసు, పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డి వెంకట్రావ్, పారిశ్రామిక వేత్త ధర్మతేజ్ రెడ్డి పాల్గొన్నారు.

నేను పక్కా లోకల్ : బూడి

అనకాపల్లి పార్లమెంట్ పరిధిలో ప్రజలు స్థానికులనే గెలిపిస్తూ ఉంటారు. గతంలో మెగా ఫ్యామిలీకి చెందిన అల్లు అరవింద్, పత్రికా రంగానికి చెందిన నూకారపు సూర్యప్రకాష్‌రావును ఓడించారు. ఈ ఎన్నికల్లో కూడా అదే తీర్పు రిపీట్ కానుంది. అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థిగా వైఎస్సార్‌సీపీ నుంచి నేను స్థానికుడి హోదాలో పోటీ చేస్తున్నాను. నేను పక్కా లోకల్. ప్రజలకు ఏ సమస్య వచ్చినా స్థానికంగా అందుబాటులో ఉంటాను. అవతల వ్యక్తి బ్యాంక్‌లను మోసం చేసిన డబ్బులతో అనకాపల్లి ప్రాంతంలో వనరులను దోచుకోవడానికి వచ్చాడు. నేను సామాన్య వ్యవసాయ కుటుంబానికి చెందిన వ్యక్తిని. ఐదేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో ఒక్క రూపాయి అవినీతి జరగకుండా పారదర్శకంగా రూ.2.70 లక్షల కోట్ల సంక్షేమం అందించిన ఏకైక సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి. ఐదేళ్లలో సంక్షేమ లబ్ధి పొందిన ప్రతి కుటుంబం మళ్లీ వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి మరో మారు సీఎంగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలి.

ఎడ్యుకేషనల్ హబ్‌గా చోడవరం : ధర్మశ్రీ

టీడీపీకి ఓటు వేస్తే.. పేదోడి కడుపు మీద కొట్టినట్టే. మహానేత వైఎస్సార్ తీసుకొచ్చిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టును చంద్రబాబు పూర్తిగా నిర్వీర్యం చేశాడు. మళ్లీ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి వచ్చిన తరువాత భూ పరిహారం అందజేసేందుకు సర్వేలు కూడా చేపట్టాం. ఐదేళ్లలో నియోజకవర్గంలో రూ.2,800 కోట్లు సం క్షేమం, అభివృద్ధి జరిగింది. పారిశ్రామిక సెజ్ ఏర్పాటుకు చోడవరం మండలం దొడ్డిపాలెం, వెంకన్నపాలెం, బుచ్చెయపేట మండలం కోమళ్లపూడిలో సెజ్ ఏర్పాటుకు 250 ఎకరాలు భూసేకరణ పూర్తయింది. మరో 300 ఎకరాలు భూసేకరణ జరుగుతోంది. టీడీపీ హయాంలో గోవాడ షుగర్ ఫ్యాక్టరీని రూ.150 కోట్ల వరకూ అప్పుల ఊబిలోకి నెట్టగా, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రూ.120 కోట్లు అప్పు తీర్చాం. టీడీపీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా రోడ్డు నిర్మాణం ఆలస్యం అయింది. దాన్ని సీఎం చొరవతో రూ.95 లక్షలతో పూర్తి చేశాం. రూ.35 కోట్లతో జ్యోతిరావు పూలే బాలికల సంక్షేమ వసతి గృహం ఏర్పాటుకు నిధులు మంజూరు చేశాం. చోడవరంలో పీజీ కాలేజి ఏర్పాటుచేశాం. రూ.12 కోట్లతో వెంకన్నపాలెంలో పాలిటెక్నికల్ కళాశాలకు స్థల సేకరణ పూర్తయింది. రైవాడ జలాశయం కుడి కాలువ నిర్మాణ పనులు పూర్తి చేసే బాధ్యత ఎంపీ అభ్యర్థి ముత్యాలనాయుడు, నేను తీసుకుంటాం.

జగన్ పాలనలో దళితుల శ్రేయస్సు : బాబూరావు

గతంలో మూడు మార్లు ఎమ్మెల్యేలుగా దళితుడైన తనకు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించారు. ఇప్పుడు రాజ్యసభకు అవకాశం కల్పించి దళితులకు అండగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న దళిత ప్రజలంతా మళ్లీ సీఎంగా వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించే బాధ్యతను తీసుకోవాలి. మళ్లీ సీఎంగా వై.ఎస్.జగన్ వస్తే రాష్ట్రంలో ఉన్న దళితులంతా సంతోషంగా ఉంటారు. దళితుల శ్రేయస్సు కోసం పనిచేసిన జగనన్న ప్రభుత్వాన్ని రేపటి ఎన్నికల్లో అందరం ఏకమై గెలిపించుకుందాం.



అదిగో జగనన్న...మదిలో రాజన్న



ఇంతులు...కేరింతలు

జన జాతరలో వంగపండు పాట

సీఎం సభలో ప్రజా గాయకురాలు వంగపండు ఉష బృందం ఉదయం 9.30 గంటల నుంచి ఉరకలెత్తించే పాటలతో ఉర్రూతలూగించారు. ప్రతిపక్ష నేతలను ఎండగడుతూ, ముఖ్యమంత్రిగా జగన్ చేపట్టిన ప్రజా సంక్షేమ పథకాలను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడుతూ అలుపెరగకుండా పాడిన పాటలకు సభకు హాజరైన యువత అంతే ఎనర్జీతో సొలుపన్నదీ లేదన్నట్టు వైఎస్సార్సీపీ జెండాలను భుజాన వేసుకుని మరీ గెంతులేశారు. గంటపాటు ఈ సాంస్కృతిక కార్యక్రమం అలరించింది.



జగనన్నా, మేమంతా నీ ఫ్యాన్స్...

● అంతా ప్యాకేజీ మహిమ

తొలుత బీరాలు.. ఆపై బేరాలు

- చివరకు రాజీపడిన రెబల్ అభ్యర్థులు
- వారిని నమ్ముకొని నిండా మునిగిన అనుచరులు

సాక్షి, విశాఖపట్నం: అంతన్నారు.. ఇంతన్నారు.. సీటివ్వకపోతే తమ తడాఖా చూపుతామన్నారు. రెబల్‌గా బరిలోకి దిగి తమ సత్తా చాటుతామన్నారు. ఎన్నెన్నో బీరాలు పలికారు.. చివరకు బేరాలకు దిగారు. అన్నట్టుగానే నామినేషన్లు దాఖలు చేసిన వీరు ఉపసంహరణలో తోక ముడిచారు. ప్యాకేజీలతో రాజీపడి ఇన్నాళ్లూ తమను నమ్ముకున్న అనుచరులను నిండా ముంచారు. అయోమయంలోకి నెట్టారు. ఇలా ఉమ్మడి విశాఖ జిల్లాల్లో తెలుగుదేశం, జనసేన పార్టీల నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ నాయకులు తొలుత చాలా హంగామా చేశారు. వీరిలో మొదట్లో టికెట్ దక్కించుకున్న వారు, టికెట్ ఆశించి ఆశాభంగమైన వారూ ఉన్నారు.

● యలమంచిలి టీడీపీ టికెట్ ఆశించిన అక్కడ ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు.. పొత్తులో జనసేనకు కేటాయించడంతో తన అనుచరులతో పార్టీ కార్యాలయంలో ఫర్నీచర్ ధ్వంసం చేసి ఆందోళనకు దిగారు. తొలుత రెబల్‌గా బరిలోకి దిగుతానన్న ఆయన కొద్దిరోజులకు మెత్తబడి ఇప్పుడు జనసేన అభ్యర్థి తరపున ప్రచారంలో పాల్గొంటున్నారు.

● అనకాపల్లి సీటును పొత్తులో జనసేనకు కేటాయించడాన్ని జీర్ణించుకోలేని టీడీపీ ఆశావహుడు పీలా గోవింద సత్యనారాయణ ఆరంభంలో హడావుడి చేశారు. కొన్నాళ్లకే ఆయన రాజీపడి జనసేన అభ్యర్థి ప్రచారంలో తిరుగుతున్నారు.

● భీమిలి జనసేన సీటు తనకే ఖాయమని నమ్మకంతో ఉన్న పంచకర్ల సందీప్‌ను కాదని ఆఖరి నిమిషంలో టీడీపీ అభ్యర్థి

మిగతా 8వ పేజీలో ▶

తుది సమరానికి సిద్ధం



గుమ్మ తనూజరాణి (అరకు పార్లమెంట్ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి)



మత్స్యరాస విశ్వేశ్వరరాజు (పాడేరు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి)



రేగం మత్స్యలింగం (అరకు అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి)



నాగులపల్లి ధనలక్ష్మి (రంపచోడవరం అసెంబ్లీ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి)

- పూర్తయిన నామినేషన్ల ఉపసంహరణ
- అభ్యర్థులకు గుర్తుల కేటాయింపులో అధికారుల నిమగ్నం

అరకు పార్లమెంట్	13	మంది
పాడేరు అసెంబ్లీ	16	మంది
అరకు అసెంబ్లీ	17	మంది
రంపచోడవరం అసెంబ్లీ	12	మంది

పార్వతీపురం : అరకు పార్లమెంట్‌కు 13 మంది అభ్యర్థులు బరిలో నిలిచినట్టు ఆర్వో నిషాంత్ కుమార్ తెలిపారు. గుమ్మ తనూజారాణి (వైఎస్సార్‌సీపీ), అప్పలనరస (సీపీఎం), కొత్తపల్లి గీత (బీజేపీ)తో పాటు బహుజన సమాజ్, జైభారత్ నేషనల్, భారత్ ఆదివాసీ, తెలుగు రాజాధికారి సమితి, ఇండియా ప్రజాబంధు పార్టీల అభ్యర్థులు, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

సాక్షి,పాడేరు: పాడేరు అసెంబ్లీకి సంబంధించి 18 మంది అభ్యర్థుల నామినేషన్లు దాఖలు చేయగా సోమవారం ఇద్దరు ఉపసంహరించుకున్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు తోపాటు 16 మంది బరిలో ఉన్నారు.

పాడేరు: అరకు అసెంబ్లీకి పోటీలో 17 మంది ఉన్నట్టు రిటర్నింగ్ అధికారి అభిషేక్ తెలిపారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా రేగం మత్స్యలింగం పోటీ చేస్తున్నారు. ఇలావుండగా అరకు అసెంబ్లీకి 17 మంది అభ్యర్థులు బరిలో ఉన్నందున ప్రతీ పోలింగ్ కేంద్రంలో మరో ఈవీఎం ఏర్పాటుచేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఒక ఈవీఎంలో 17 (నోటాతో కలిపి) మందికి మాత్రమే అవకాశం. ఇక్కడ ఒక అభ్యర్థి పెరగడంతో ప్రతీ పోలింగ్ కేంద్రంలో అదనంగా ఈవీఎం అవసరం కావొచ్చని అధికారులు భావిస్తున్నారు. టీడీపీ రెబల్ అభ్యర్థిగా సివేరి అబ్రహం బరిలో ఉన్నారు.

రంపచోడవరం: రంపచోడవరం అసెంబ్లీ ఎన్నికకు సంబంధించి 12 మంది పోటీలో ఉన్నట్టు ఆర్వో ప్రశాంత్‌కుమార్ పేర్కొన్నారు. దాఖలు చేసిన 12 మందిలో ఏ ఒక్కరు ఉపసంహరించుకోలేదని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న నాగులపల్లి ధనలక్ష్మికి ఫ్యాన్ గుర్తు కేటాయించారు. టీడీపీ, సీపీఎం, బీఎస్పీతోపాటు ఎనిమిది మంది స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.

వైఎస్సార్‌సీపీతోనే గడప గడపకు సంక్షేమ ఫలాలు



దొరచింతలపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

మారేడుమిల్లి : మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిని చేసి, మరింత అభివృద్ధి సాధించి, మరిన్ని సంక్షేమ పథకాలు పొందుదామని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మండలంలోని తాడేపల్లి, డివికోట, దొరచింతలపాలెం పంచాయతీలో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఆమెకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగనన్న విడుదల చేసిన మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం చేశారు. గత ఎన్నికల్లో జగనన్న ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు. చంద్రబాబు బూటకపు హామీలను నమ్మొద్దన్నారు. చంద్రబాబుది ధనికులకు అనుకూలమైన ప్రభుత్వమని, జగనన్నది పేద ప్రజల ప్రభుత్వమన్నారు. వైఎస్సార్‌సీపీతోనే గడప గడపకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలందించిన ఘనత జగనన్నదేనన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా సీఎం జగనన్న సుపరిపాలన అందిస్తున్నారన్నారు. జగనన్న ఐదేళ్ల పాలనలో మండలంలో వివిధ పథకాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు.

చంద్రబాబు చేస్తున్న కుట్రలు కుతంత్రాలతో వలంటీర్లను విధుల నుంచి తొలగించడంతో పింఛన్ల కోసం దివ్యాంగులు, వద్ధులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. మరింత సంక్షేమం కోసం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి అయినా తనను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ, కార్యదర్శి గంగరాజు, ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్, వైస్ ప్రెసిడెంట్ వీరబాబు, మండల ఇన్‌చార్జి ప్రేమ్, సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

JOB OPPORTUNITY
A multicrore org. open New Branches Vizag, RJY, HYD for Job calender of financial year 2024-25.
Eligible : Any Degree Holder Above 30 Yrs. & Retd. or VRS - LIC, Banking, Education and State / Central Govt. & Private Sectors service persons.
❖ CHIEF MANAGERS (M/F) Any Degree with 5 yrs exp. Age: 40 yrs
❖ CUSTOMER RELATION OFFICERS (M/F) Any Degree with 3 yrs exp. Age: 35 yrs
❖ TEAM MANAGEMENT OFFICER (M/F) Min. Inter with 2 yrs exp. Age: 30 yrs
NOTE: Salary and other benefits are all decided after interview.
Interviews on Wed & Thursday. (10 AM to 6 PM)
99898 81903
78421 25628

DR. REDDY'S FOUNDATION
Join our team to improve Foundational Leteracy, Numeracy & English Language of Primary School Students.
MINIMUM QUALIFICATION: Graduation (any stream)
EXPERIENCE: Minimum One year Experience of teaching Primary Class Students, Class 5 and above in School.
COMPETENCIES: Good Communication Skills in English and Telugu languages (Speaking, reading, writing), Proficient in handling students & Class Room, good at numeracy
JOB LOCATIONS:
Srikakulam: Narasannapeta, Hiramandalam,
Vizianagaram: Jami, Bhogapuram,
Vizag: Parawada, Lankelapalem
WALK -IN- INTERVIEWS
On Saturday & Sunday 4th & 5th May 2024
At Grow, Dr. Reddy's Foundation, Near Muthoot Finance Ltd, Opp: Lane of HDFC Bank, Akkayapalem, Visakhapatnam.
Trinadh - Vizag 7780409484
Nagaraju- Srikakulam 9502065781
Jagadeesh- Vizianagaram 9912674123
or email us to girish@drreddysfoundation.org

జనరంజకంగా మేనిఫెస్టో

- అన్నివర్గాల ప్రజలకు ఎంతో మేలు
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, అరకు అసెంబ్లీ అభ్యర్థి మత్స్యలింగం



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, వేదికపై అరకు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం

సాక్షి,పాడేరు: ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు రూపొందించిన ఎన్నికల మేనిఫెస్టో ప్రజలకు మేలు చేసేదిగా ఉందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం పేర్కొన్నారు. సోమవారం వారు పాడేరులో విలేకరులతో మాట్లాడారు. బడుగు,బలహీనవర్గాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బాసటగా,పేద ప్రజల పక్షాన నిలుస్తున్నారని ఈ మేనిఫెస్టో ద్వారా మరోసారి రుజువు అయిందన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. వివిధ పథకాలు పెంపుతోపాటు విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 6లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారన్నారు. మహానేత డాక్టర్ వైఎస్సార్ ఆశయ సాధనే లక్ష్యంగా రైతు భరోసా పెంపు నిర్ణయంతో రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు.అమ్మ ఒడి పథకం ద్వారా తల్లులకు ఇచ్చే సాయం పెంపుపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. సూపర్ సిక్స్ పేరిట చంద్రబాబు ఇస్తున్న హామీలను మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. వచ్చేనెల 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మా తనూజారాణి, అరకు, పాడేరు అసెంబ్లీ అభ్యర్థులు రేగం మత్స్యలింగం, మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని భాగ్యలక్ష్మి కోరారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కుంతూరు కనకాలమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షురాలు మినుముల సరస్వతి, పాడేరు ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి లకే రామసత్యవతి, పార్టీ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి గల్లోంగి లక్ష్మికొండమ్మ, ఎంపీటీసీలు చల్లా చిట్టమ్మ, సన్యాసిదొర, రామకృష్ణపాత్రుడు, నరసింహమూర్తి, సర్పంచ్‌లు వంతాల రాంబాబు, గబ్బాడ చిట్టిబాబు, సన్నిబాబు, లక్ష్మణ్, రామకృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయం కచ్చితంగా లెక్కింపు



కలెక్టర్, ఎస్పీలతో సమీక్షిస్తున్న అరకు పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు గురుకరణ్‌సింగ్



సీసీ కెమెరాల వ్యవస్థను పరిశీలిస్తున్న గురుకరణ్‌సింగ్

- అరకు పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు గురుకరణ్‌సింగ్ ఆదేశం
- కలెక్టర్ విజయ సునీత, ఎస్పీ తుహిన్ సిన్హాతో సమీక్ష

సాక్షి,పాడేరు: అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని కచ్చితంగా లెక్కించాలని అరకు పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకుడు గురుకరణ్‌సింగ్ ఆదేశించారు. సోమవారం ఆయన ఎన్నికల నిర్వహణ తదితర పలు అంశాలపై కలెక్టర్ ఎం.విజయసునీత,ఎస్పీ తుహిన్‌సిన్హాలతో కలెక్టరేట్‌లో సమీక్షించారు.అనంతరం జిల్లా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను సందర్శించారు. అన్ని విభాగాల పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఖర్చు చేసిన ప్రతి పైసా ఎన్నికల వ్యయంలోకి వస్తుందన్నారు. ఏఈవోలకు అన్ని అంశాలపై అవగాహన ఉండాలని సూచించారు.ఎన్నికల వ్యయం లెక్కింపు విభాగంలో పనిచేసే అధికార బృందాలు ఎప్పటికప్పుడు వివరాలు సేకరించి వ్యయ రిజిస్టర్‌లో నమోదు చేయాలని సూచించారు. పత్రికలు,వివిధ టీవీ చానళ్లలో ప్రసారం అయిన ప్రకటనలు,చెల్లింపుల వార్తలపై నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. అలాగే పలు విభాగాలు నిర్వహిస్తున్న రిజిస్టర్లను తనిఖీ చేశారు. జిల్లాలోని వివిధ చెక్‌పోస్టుల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల లైవ్, సీ-విజిల్ వాహనాల నిఘాను పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో పద్మావతి, నోడల్ అధికారులు పి.గోవిందరాజులు, ఎం.శివయ్య, సాయినవీన్, ఎల్‌బీ.వెంకటరావు, పూర్ణయ్య పాల్గొన్నారు.

చందనోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు

దాబాగార్డెన్స్: శ్రీ వరహాలక్ష్మీ నృసింహస్వామి చందనోత్సవం రోజు భక్తులకు ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ ఆదేశించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని తన చాంబర్‌లో సోమవారం చందనోత్సవ ఏర్పాట్లపై జీవీఎంసీ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మే 10న జరిగే వరహాలక్ష్మీ నృసింహస్వామి చందనోత్సవ కార్యక్రమానికి లక్షలాది మంది భక్తులు వస్తారని, వారికి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. షిఫ్టుల వారీగా పారిశుధ్య కార్మికులను నియమించి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందివ్వడంతో పాటు వీధి కుక్కలు, పందులు, పశువులు సంచరించకుండా చర్యలు చేపట్టాలని చెప్పారు. ఈగలు, దోమలు లేకుండా ఫాగింగ్, స్ప్రేయింగ్ చేయాలని ప్రజారోగ్య విభాగ అధికారులను ఆదేశించారు. రోడ్ల కిరువైపులా భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించాలని, హోర్డింగ్‌లు, అస్తవ్యస్తంగా ఉన్న అనధికారిక కేబుల్ వైర్లు తొలగించి భక్తులు గ్రహించేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి జీవీఎంసీ సిటీ ఆపరేషన్ సెంటర్‌కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసిరావుకు సూచించారు. రోడ్లకిరువైపులా, సెంట్రల్ మీడియన్లలో మొక్కల నిర్వహణ చేపట్టాలని డీడీహెచ్ దామోదరావును ఆదేశించారు.

తారెత్తించిన భానుడు

- చింతపల్లిలో 37,మినుములూరులో 33,అరకులో 32.5 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతల నమోదు



ఎండ తీవ్రతకు జన సంచారం తక్కువగా ఉన్న పాడేరులోని అంబేద్కర్ సెంటర్

సాక్షి,పాడేరు: జిల్లా వ్యాప్తంగా భానుడు తారెత్తిస్తుండటంతో జనం అల్లాడిపోతున్నారు.సోమవారం ఉదయం నుంచి ఎండ తీవ్రత నెలకొంది. అధిక ఎండ కారణంగా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.చింతూరు, ఎటపాక, కూనవరం, వీఆర్‌పురం వడగాల్పులు నెలకొన్నాయి. చింతపల్లిలో 37,పాడేరు మండలం మినుములూరులో 33,అరకులోయలో 32.5డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

విద్యార్థులు మంచి మార్గాన్ని ఎంచుకోవాలి



మాట్లాడుతున్న ఆర్‌జేడీ శోభారాణి

చింతపల్లి రూరల్: విద్యార్థులు మంచి మార్గాన్ని మార్గాన్ని ఎంచుకుని ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆర్‌జేడీ శోభరాణి అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాల సోమవారం నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. పోటీ ప్రపంచంలో విద్యతోపాటు నైపుణ్యం కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభారతి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసపాత్రుడు, ఉపాధ్యాయులు పావని, బాలరాజు, నాగేశ్వరరావు, లైబ్రేరియన్ జగత్‌రాయ్ పాల్గొన్నారు.

లిక్విడ్ గంజాయి స్వాధీనం

- విలువ రూ.లక్ష.. ఒకరి అరెస్టు



నిందితులతో అన్నవరం పోలీసులు

చింతపల్లి రూరల్: లిక్విడ్ గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసినట్టు అన్నవరం ఎస్‌ఐ రాజారావు తెలిపారు.అతని వద్ద నుంచి రూ.లక్ష విలువైన కిలో లిక్విడ్ గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ముందస్తు సమాచారం మేరకు సిబ్బందితో కొత్తూరు బయలు జంక్షన్ వద్ద సోమవారం తనిఖీలు చేస్తుండగా లిక్విడ్ గంజాయి తరలిస్తూ కుడుమసారి పంచాయతీ గొప్పుగుడిసెలు గ్రామానికి చెందిన పాంగి శివాజీ పట్టుబడ్డారన్నారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఎస్‌ఐ పేర్కొన్నారు.

ఘనంగా మారెమ్మ చల్లనీటి ఉత్సవం



అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు

సీలేరు: మన్యం భక్తుల ఆరాధ్య దైవం మారెమ్మ తల్లి చల్లనీటి ఉత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని సీలేరు పుర వీధుల్లో ఊరేగించారు. పసుపు నీటిని చల్లి గ్రామ సంప్రోక్షణ చేశారు. మంగళవారం ఆలయ తలుపులు మూసి వేసి తిరిగి బుధవారం తెరిచి పూజా కార్యక్రమాలు ప్రారంభిస్తామని ఆలయ కమిటీ తెలిపింది. బుధవారంతో ఉత్సవాలు ముగుస్తాయని పేర్కొంది.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
■ EAST FACING, నిర్మాణంలో ఉన్న 3BHK Flat, 1920sft. ఫ్లోర్‌కు ఒక్కటే ప్రీమియం ఫ్లాట్, ఆల్వర్‌దాస్ పబ్లిక్ స్కూల్ దగ్గర, సెక్టార్-9, MVP కాలనీ, విశాఖపట్నం. ఫోన్: 98481 98565, 89197 47086. [V- 2500]

■ 3BHK 2200 Sft. 100 Sq.Yds. East Facing, Two Car Parkings @ KRM Colony, Seethammadhara, VSP. Price : 95 Lacs. Ph : 98484 30243 [V- 1607]

LAND FOR SALE
■ విజయనగరం to గజపతి నగరం High-way JNTU & Medical కాలేజీ Jn 1 KM పరిధిలో 2 ఎకరాల మామిడితోట అమ్మకం. ✆ 98494 48257 / 77318 97899 [B-3378]

PLOT FOR SALE
■ Anandhapuram దగ్గరలో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు 200 చ॥గ॥ West Facing, చ॥గ॥ 9500/-, నో మీడియేటర్స్. ✆ 78937 91597, 95422 17999 [V-12034]

■ విజయనగరం Ring రోడ్డుకు 1/2 KM పరిధిలో, 60 అడుగుల తారురోడ్డుకు ఆనుకుని 900 చ॥గ॥ల స్థలం అమ్మకం. చ॥గ॥ Rs. 20,000/- ✆ 94404 34781 / 77318 97899 [B-3379]

Services

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11800]

Wanted
■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ:18K. Ph: 9640400073 / 9160900024 [HA-78]

■ MEME వర్క్ సూపర్ వైజర్స్ & బ్లాక్-కో ఆర్డినేటర్స్ మరియు అగ్రికల్చర్ ప్రాజెక్ట్ నందు పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివినవారు కావలెను. జీతం: 15 వేలు నుండి 30 వేలు. సంప్ర: 9000501816, 9391835409. [A-784627]

సినిమా వార్తల కోసం లాగ్‌ఆన్ అవ్వండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.
అనకాపల్లి : 9010546644
యలమంచిలి : 9951602901
చోడవరం : 9010210265
నర్సీపట్నం : 9010234557
పాడేరు : 9010973030
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

ఎన్నికల సాధారణ పరిశీలకుడు వివేకనందన్



వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతున్న పరిశీలకుడు వివేకనందన్, కలెక్టర్ విజయ సునీత

రంపచోడవరం: ఎన్నికల కమిషన్ నిబంధనలకు అనుగుణంగా ప్రశాంతం వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.వివేకనందన్ విజ్ఞప్తి చేశారు. సోమవారం పాడేరులోని కలెక్టర్ కార్యాలయం నుంచి రంపచోడవరం అసెంబ్లీకి బరిలో ఉన్న 12 మంది అభ్యర్థులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లకు పాసులు జారీ చేయాలని ఆర్వో ప్రశాంత్‌కుమార్‌ను ఆదేశించారు. వయసు 85 ఏళ్లు దాటిన వృద్ధులకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ 399 పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల లోపు అభ్యర్థులు ప్రచారం చేయరాదన్నారు. మే నెల 13వ తేదీ ఉదయం 5.30 గంటలకు రాజకీయ పార్టీలకు సంబంధించిన ఏజెంట్ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. అదేరోజు ఉదయం ఏడు గంటల నుంచి సాయంకాలం నాలుగు గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామన్నారు. ఎన్నికల సంఘం ప్రకటించిన 12 రకాల ఐడీల్లో ఏదొకటి చూపించి ఓటు హక్కు వినియోగించవచ్చన్నారు. ఆర్వో ప్రశాంతకుమార్ ప్రశాంత్ కుమార్ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను వివరించారు.

అరకు, పాడేరు అసెంబ్లీకి..

నామినేషన్ల ప్రక్రియ ఉపసంహరణ అనంతరం పాడేరు,అరకు అసెంబ్లీలకు సంబంధించి పోటీల్లో ఉన్న అభ్యర్థులు, రాజకీయ పార్టీల నేతలతో రిటర్నింగ్ అధికారులు భావన వశిష్ట, అభిషేక్ సోమవారం రాత్రి సమావేశం నిర్వహించారు. నిబంధనలకు అనుగుణంగా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు సహకరించాలని వారు కోరారు.

అసెంబ్లీ అభ్యర్థులు వీరే

పేరు	పార్టీ
నియోజకవర్గం: పాడేరు	
మత్స్యరాస విశ్వేశ్వరరాజు	వైఎస్సార్‌సీపీ
సుర్ల అప్పారావు	బీఎస్పీ
కింటుకూరి జోషఫ్	ఐపీజీపీ
మినుములు రాంబాబు	సమాజ్‌వాది
కిల్లో రంగారావు	జీసీవైపీ
గిడ్డి ఈశ్వరి	టీడీపీ
సతక బుల్లిబాబు	కాంగ్రెస్
వల్లా మౌనిక	స్వతంత్ర
వంతాల సుబ్బారావు	స్వతంత్ర
కొక్కుల కన్నబాబు	స్వతంత్ర
చెర్రికి ఇపిలియమ్ బాబు	స్వతంత్ర
డొంకాడ శివప్రసాద్	స్వతంత్ర
డి.నాగేశ్వరరావు	జేబీఎన్‌పీ
ఎస్.శంకరరావు	స్వతంత్ర
బొంకు అర్జునరావు	జేఎంబీపీ
అడపా విష్ణుమూర్తి	స్వతంత్ర
నియోజకవర్గం: అరకు	
రేగం మత్స్యలింగం	వైఎస్సార్‌సీపీ
పాంగి రాజారావు	బీజేపీ
శెట్టి గంగాధరస్వామి	కాంగ్రెస్
లకే రాజారావు	బీఎస్పీ
చుంచు రాజబాబు	గొండ్వన దండకారణ్య
సివేరి అబ్రహం	స్వతంత్ర
బురిడి ఉపేంద్ర	జై భారత్ నేషనల్
గెమ్మెలి కృష్ణారావు	స్వతంత్ర
వంతాల రామన్న	స్వతంత్ర
నారాజీ మధుబాబు	స్వతంత్ర
మొస్యా సుజాత	స్వతంత్ర
సమర్డి భవాని	స్వతంత్ర
సమర్థి రఘునాథ్	స్వతంత్ర
చెండా ఏలియా	స్వతంత్ర
కిల్లో అనిల్‌కుమార్	స్వతంత్ర
పుచ్చపూడి రామకృష్ణ	స్వతంత్ర
కమ్మిడి నిర్మల	స్వతంత్ర
నియోజకవర్గం: రంపచోడవరం	
నాగులపల్లి ధనలక్ష్మి	వైఎస్సార్‌సీపీ
కాకూరు కన్నంరెడ్డి	బీఎస్పీ
లోతా రామరావు	సీపీఎం
మిరియాల శిరీషదేవి	టీడీపీ
దుమంతు విశ్వనాథం	స్వతంత్ర
మద్దేటి అంజిరెడ్డి	స్వతంత్ర
మానుపూడి సుబ్బారావు	స్వతంత్ర
కుంజా శ్రీను	స్వతంత్ర
పల్లాల లచ్చిరెడ్డి	స్వతంత్ర
పాలడుగు లక్ష్మీప్రసన్న	స్వతంత్ర
పాలడుగు శ్రీ వెంకటేశ్వరరావు	స్వతంత్ర
బంగారు వెంకటేష్	స్వతంత్ర

తొలుత బీరాలు.. ఆపై బేరాలు

▶7వ పేజీ తరువాయి

గంటాకు కేటాయించారు. దీంతో తాను గంటాకు సహకరించబోనని తొలుత ప్రకటించి ఆ తర్వాత ఆయన వెంటే తిరుగుతున్నారు. అలాగే ఈ సీటుపై ఆశలు పెట్టుకున్న టీడీపీ నాయకుడు కోరాడ రాజబాబు.. గంటా పెద్ద అవినీతి పరుడని, ఆయన ఓటమే తన లక్ష్యమని మీడియా సమావేశంలో ప్రకటించారు. కొద్దిరోజులకే ఆయన తోకముడిచి గంటా ప్రచారంలో ప్రత్యక్షమయ్యారు.

- విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి జనసేన సీటును ఆశించిన కార్పొరేటర్లు కందుల నాగరాజు, మహ్మద్ సాధిక్‌లు భంగపడ్డారు. అక్కడ టికెట్‌ను వంశీకృష్ణ శ్రీనివాస్‌కు కేటాయించడంతో వీరు తిరుగుబాటు చేశారు. ఎన్నికల్లో తన తడాఖా చూపించి వంశీకృష్ణను ఓడిస్తామని మీడియా సమావేశాలు పెట్టి మరీ బెదిరించారు. తీరా ఇప్పుడు వీరిద్దరూ వంశీకృష్ణ పంచకు చేరిపోయారు.
- టీడీపీ మాడుగుల అసెంబ్లీ స్థానానికి ముందుగా పైలా ప్రసాద్‌ను ప్రకటించింది. ఆయన ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్న సమయంలో ఇటీవల ఆయన్ను కాదని పెందుర్తికి చెందిన బండారు సత్యనారాయణమూర్తికి కేటాయించింది. దీంతో పైలా మాడుగుల అసెంబ్లీతో పాటు అనకాపల్లి లోక్‌సభ స్థానానికి రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. సోమవారం ఆయన తన నామినేషన్లను ఉపసంహరించుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు.
- టీడీపీ అధినేత చంద్రబాబు మొట్టమొదటి సారిగా అరకు అసెంబ్లీ స్థానాన్ని దొన్నుదొరకు ప్రకటించారు. ఆయన ప్రచారం చేసుకుంటుండగా ఆ సీటును బీజేపీకి మార్చు చేశారు. దీంతో షాక్ తిన్న దొన్నుదొర రెబల్‌గా పోటీ చేస్తానని ప్రకటించి ఆ తర్వాత రాజీ పడ్డారు.
- పాడేరు టీడీపీ సీటును తొలుత రమేష్‌నాయుడుకు ప్రకటించారు. దీంతో ఆ సీటును ఆశించిన మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి రెబల్‌గా పోటీ చేస్తానని స్పష్టం చేయడంతో అధిష్టానం ఆమెకే ఖరారు చేశారు. దీంతో ఆగ్రహం చెందిన రమేష్‌నాయుడు రెబల్‌గా నామినేషన్ వేసి సోమవారం ఉపసంహరించుకున్నారు.
- ఇక రంపచోడవరం టీడీపీ సీటును శిరీషకు కేటాయించడంతో మనస్తాపం చెందిన మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి రెబల్‌గా పోటీ చేస్తానని ప్రకటించి చివరకు నామినేషన్ వేయకుండానే రాజీ పడ్డారు.

ఇలా టీడీపీ, జనసేన టికెట్లు ఆశించిన వారు తొలుత తమ సత్తా చూపుతామని బెదిరించడం, ఇప్పుడు వారంతా తోక ముడిచి ఆయా పార్టీల అభ్యర్థులకే మద్దతు పలకడం అంతా ప్యాకేజీ మహిమేనంటూ వారి అనుచరులు బహిరంగంగానే చెప్పుకుంటున్నారు. ఎవరి స్థాయిలో వారికి బేరాలు కుదరడంతో నిస్సిగ్గుగా ప్రచారాల్లో పాల్గొంటున్నారని వీరు పేర్కొంటున్నారు. వీరిని నమ్మి తాము మోసపోయామని, తమ నేతలు మాత్రం భారీగా లాభపడ్డారని వాపోతున్నారు.

నేడు జెడ్పీ సర్వసభ్య సమావేశం

మహారాణిపేట: ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంతో పాటు ఒకటి నుంచి ఏడు వరకు స్థాయీ సంఘాల సమావేశాలు మంగళవారం నిర్వహించనున్నట్లు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎం.పోలినాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి మంగళవారం సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉండడం వల్ల వివిధ అంశాలపై ఎలాంటి చర్చ జరగదు. కేవలం హాజరైన సభ్యుల నుంచి సంతకాలు తీసుకొని సమావేశం ముగిస్తారు.

రూ.5 లక్షల నగదు సీజ్

సీతమ్మధార: కల్యాణ శ్రీనివాస్ అనే వ్యక్తి కారులో వడ్డాది మాడుగుల నుంచి విశాలాక్షినగర్ వెళ్తున్నారు. సీతమ్మధార జంక్షన్ వద్ద అధికారి కె.పైడిరాజు, ద్వారకా సీఐ ఎస్.రమేష్ శ్రీనివాస్ కారును తనిఖీ చేశారు. బ్యాగ్‌లో రూ.5లక్షల నగదు గుర్తించారు. దీనిపై ప్రశ్నించగా.. భూమి కొనుగోలు అడ్వాన్స్ ఇచ్చేందుకు వెళ్తున్నట్లు సమాధానం ఇచ్చారు. పేపర్లు చూపాలని కోరడంతో లేవు అని చెప్పారు. దీంతో నగదును సీజ్ చేసినట్లు ఆర్వో డి.అఖిల వివరించారు.

అల్పాహారం, భోజనం అందక రోగుల ఇబ్బందులు

ముంచంగిపుట్టు: స్థానిక సీహెచ్‌సీలో అల్పాహారం, భోజనం కాంట్రాక్టర్ సక్రమంగా అందివ్వకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. నిబంధనల ప్రకారం రోగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందించాలి. కానీ రెండు రోజులుగా ఆస్పత్రిలోని 24 మంది రోగులకు సక్రమంగా పెట్టడం లేదు. ఆదివారం మధ్యాహ్న భోజనం సాయంత్రం 4 గంటలకు పెట్టారు. సోమవారం ఉదయం అల్పాహారం ఇవ్వలేదు. మధ్యాహ్నం సైతం భోజనం సకాలంలో పెట్టలేదు. దీనిపై రోగులు వైద్యాధికారిణి గీతాంజలికి తెలియజేసినా పరిష్కారం కాకపోవడంతో వారంతా ఫోన్లో డీసీహెచ్‌వో కృష్ణారావుకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఆయన కాంట్రాక్టర్ మణితో మాట్లాడారు. తక్షణమే రోగులకు భోజనం అందించాలని ఆదేశించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రోగుల భోజన సమస్యపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే కాంట్రాక్టర్‌ను మార్చు చేసి కొత్తవారిని నియమిస్తామన్నారు. ఇటువంటి సమస్య పునరావృతం చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.

2047 నాటికి వికసిత భారత్



మాట్లాడుతున్న కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్

కొమ్మాది: ప్రజల భాగస్వామ్యం లేనిదే ఏ దేశమైనా ఆర్థికంగా వృద్ధి చెందలేదని, ఆ దృష్టితోనే భారతదేశాన్ని 2047 నాటికి ప్రపంచంలోనే మేటిగా నిలపడానికి ప్రధాని మోదీ వికసిత భారత్ కార్యక్రమానికి పిలుపునిచ్చారని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. గీతం వర్సిటీలో సోమవారం నిర్వహించిన వికసిత భారత్ క్యాంపస్ అంబాసిడర్ కార్యక్రమంలో ఆమె ప్రసంగించారు. దేశంలో 1991లో ఆర్థిక సంస్కరణలు అమలైనప్పటికీ అప్పటి ప్రభుత్వంలో అవినీతి, సరైన నాయకత్వం లేకపోవడం వల్ల 2014 వరకు ఏ విధమైన ఎదుగుదల లేకుండా పోయిందన్నారు. మోదీ నాయకత్వంలో గడిచిన పదేళ్లలో ఘణనీయమైన ప్రగతి సాధించామని, ప్రపంచంలో ఆర్థికంగా 5వ స్థానంలో ఉన్నామన్నారు. రానున్న ఐదేళ్లలో మూడో స్థానంలో నిలపడానికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో కృత్రిమ మేధ, గ్రీన్ హైడ్రోజన్ మిషన్, రక్షణ రంగంలో ఎగుమతుల ద్వారా రూ.20 వేల కోట్లు ఆర్జించామన్నారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరి సలహా తీసుకుంటూ దేశ జీడీపీని పెంచే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం ముందుకెళ్తోందని పేర్కొన్నారు.